**రష్యా ఉప ప్రధాన మంత్రి భారత్ పర్యటన (మార్చ్ 15-18, 2017)**

మార్చ్ 17, 2017

రష్యా ఉప ప్రధాన మంత్రి మరియు ఫార్ ఈస్టర్న్ ఫెడరల్ డిస్ట్రిక్ట్ కొరకు రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుని సర్వాధికారాలు కల దూత HE Mr. యూరీ తృత్నెవ్ 15-18 మార్చ్ 2017 లలో భారత్ కు ఒక ఉన్నత స్థాయి డెలిగేషన్ తో వస్తున్నారు. ఆయన తో పాటు వస్తున్న డెలిగేషన్ లో రష్యన్ ఫార్ ఈస్టర్న్ ఫెడరల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల గవర్నర్లు, ఉన్నత ప్రభుత్వాధికారులు మరియు రష్యన్ పరిశ్రమ ప్రతినిధులు వున్నారు.

మార్చ్ 15-16, 2017 లలో ముంబయి కు ఆయన చేసిన పర్యటనలో, ఉప ప్రధాన మంత్రి తృత్నెవ్ అక్కడి ప్రాముఖ్య పారిశ్రామిక వేత్తలను కలిశారు, వజ్రాల వ్యాపారము కొరకు ప్రత్యేక ప్రకటించబడిన ప్రాంతాన్ని సందర్శించారు మరియు ఒక వాణిజ్య కార్యక్రమములో పాల్గొని రష్యా లోని ఫార్ ఈస్ట్ ప్రాంతములో వాణిజ్య అవకాశాలపై ఆసక్తి కనబరచిన భారత వాణిజ్యవేత్తలతో ముఖాముఖీ జరిపారు.

మార్చ్ 17, 2017 న ఉప ప్రధాన మంత్రి తృత్నెవ్ న్యూ ఢిల్లీ లో గౌరవనీయురాలైన విదేశీ వ్యవహారాల మంత్రి తో సమావేశమయ్యారు. వారి చర్చల్లో, ఇద్దరు నేతలు భారత్ మరియు రష్యన్ ఫార్ ఈస్ట్ ప్రాంతాల మధ్య వాణిజ్య మరియు పెట్టుబడి సహకారాన్ని మరింత బలపరచే అంశాలపై చర్చించారు. ఆ తరువాత ఆయన ఒక వాణిజ్య కార్యక్రమములో ప్రసంగించారు, దాని తరువాత ఇన్వెస్ట్ ఇండియా మరియు ఫార్ ఈస్ట్ ఇన్వెస్ట్మెంట్ మరియు ఎక్స్పోర్ట్ ఏజెన్సీ ల మధ్య ఒక MOU పై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమము తరువాత మీడియా తో ముఖాముఖీ జరిగింది.

వనరులు అధికంగా వున్న రష్యా లోని ఫార్ ఈస్టర్న్ ప్రాంతములో లభ్యంగా వున్న పెట్టుబడి అవకాశాలపై భారత్ వాణిజ్య సమూహానికి అవగాహన కల్పించటం పై ఈ పర్యటన దృష్టి పెట్టింది. గణనీయమైన ఆర్థిక అవకాశాలు మరియు ఈ ప్రాంతముతో మరింత సంబంధాలు పెంచుకోవాలన్న మన కోరిక వలన, మైనింగ్, వజ్రాల ప్రొసెసింగ్, మౌలిక సదుపాయాలు (పోర్ట్లు వగైరా), అగ్రికల్చర్ మరియు అగ్రో-ప్రొసెసింగ్ రంగాలలో ద్వైపాక్షిక సహకారం మరింత బలపడటానికి ఈ పర్యటన వీలు కల్పించింది.

న్యూ ఢిల్లీ
మార్చ్ 17, 2017